ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -283 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం 14 జనవరి 2025

## ప్రారంభమైన మహాకుంభమేళా

### తొలిరోజే కోటిన్నరమంది పుణ్యస్నానాలు



ప్రయాగ్‌రాజ్,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) :
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ,స్పీకర్ ఓం బిర్లా చిరంజీవి,**

న్యూఢిల్లీ,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) :
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. మిగతాది 2లో...




పాఠకులకు
ప్రకటనకర్తలకు
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా
నేడు కార్యాలయానికి సెలవు
కావున రేపు (బుధవారం)
సంచిక వెలువడదు
పునర్దర్శనం గురువారం

## స్వగ్రామంలో బాబు బిజీ




ఓవైపు సంక్రాంతి సంబరాలు..

మరోవైపు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నారావారిపల్లెలో మహిళలు, పిల్లలకు వివిధ పోటీలు

ప్రధానాకర్షణగా దేవాన్ష్.. పిల్లలతో కలిసి సందడి

ఎడ్లబండిపై ఊరంతా తిరిగిన సీఎం మనవడు

తరలివచ్చిన నందమూరి రామకృష్ణ,బాలయ్య భార్య, చిన్న కుమార్తె, అల్లుడు

2లో

## కూటమి ప్రభుత్వంపై జగన్ అక్కసు

**మతి చలించి మాట్లాడుతున్న మాజీ సిఎం**
**నిరాశా నిస్పృహల్లో జగన్ వ్యాఖ్యాలు**
**మండిపడ్డ మంత్రి కొలుసు పార్థసారథి**



విజయవాడ,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) : మూడు నెలల్లో కూటమి ప్రభుత్వం కూలిపోతుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. జగన్ మాటలు వింటుంటే మతి చెలించి మాట్లాడుతున్నారనే అనుమానం కలుగుతోందని మంత్రి మండిపడ్డారు. జగన్ పని తీరు, వ్యవహారశైలి నచ్చక అనేక మంది నేతలు ఆ పార్టీని వీడుతున్నారని, అయినా ఆయన మాత్రం పద్ధతి మార్చుకోవడం లేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాన్ పార్టీ అధినేత పూర్తిగా నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయాయని, ఆ విషయం ఆయన మాటల ద్వారా అర్థమవుతోందని పార్థసారథి చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని, ధాన్యం సేకరణ విషయంలో జగన్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో రైతులకు తెలుసని మంత్రి విమర్శించారు. బిందు సేద్యం, పామాయిల్, మామిడి, ధాన్యానికి మద్దతు ధర వంటి వాటితో అన్నదాతలు సంతోషంగా ఉన్నారని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందని తెలిపారు. మిగతాది 2లో...

## బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయింపులు

### పెంచిన మొత్తం అందచేసేలా ప్రణాళికలు




2లో

## జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

### భోగిమంటలు వెలగించిన మంత్రి నాదెండ్ల



గుంటూరు,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) :
తెనాలిలోని జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.. జనసేన పార్టీ కార్యాలయంలో భోగి మంటలను వెలిగించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. భోగి వేడుకల్లో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఆనందంతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాం.. గత నాలుగైదు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు.. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన 1674 కోట్ల బకాయిలను కోటం ప్రభుత్వం రాగానే వారి ఖాతాలో జమ చేశాము.. రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే వారి ఖాతాల్లో నగదు జమ చెయ్యటం ద్వారా ముందుగానే సంక్రాంతి వచ్చిందని భావన రైతులు వ్యక్తం చేశారని తెలిపారు.

## ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ




అమరావతి,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) : ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేహౌండ్స్ విభాగంలో అస్సాల్ట్ కమాండర్లుగా ఉన్న ఈ బ్యాచ్ కు చెందిన అధికారులందరికీ ఏఎస్పీలుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవజ్యోతి మిశ్రాను చింతపల్లి ఏఎస్పీగా, నంద్యాల ఏఎస్పీగా మందా జావళి అల్ఫోన్‌ను నియమించారు. రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే, కాకినాడ ఏఎస్పీగా దేవరాజ్ మనీష్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేశారు. అలాగే కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవరాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ వేడుకల్లో స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

# ప్రారంభమైన మహాకుంభమేళా

(మొదటి పేజీ తరువాయి)

'మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు?న్నాను' అని యోగి పేర్కొన్నారు.'మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయింపులు

## పెంచిన మొత్తం అందచేసేలా ప్రణాళికలు

న్యూఢిల్లీ,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) : ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బ్జడెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం రైతులకు పూర్తి ప్రయోజనం లభిస్తుంది. కెవైసి పూర్తి చేయని రైతులు ఈ పథకం ప్రయోజనాలు పొందలేరు. అయితే గతంలో రైతులు ఏడాదికి రూ. 6 వేలను మూడు వాయిదాలను పొందుతారు. ఇప్పుడు పెంచనున్న రూ.10 వేల మొత్తాన్ని మూడు వాయిదాలలో ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం కింద అందించే మొత్తం రూ.10,000 అందిస్తే రైతులకు వ్యవసాయ పనులు, కూలీలకు, కరెంట్ సహా ఇతర ఖర్చులకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా చిన్న రైతులకు ఈ మొత్తం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నిధులు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2018 డిసెంబర్ 1న ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఉంది.

# కూటమి ప్రభుత్వంపై జగన్ అక్కసు

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఈ సంక్రాంతికి గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత సంతోషంగా అన్నదాతలు ఉన్నారని మంత్రి కొలుసు పార్థసారథి చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. 'రైతుల నుంచి దాదాపు 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లోనే వారికి డబ్బులు చెల్లించాం. అందుకే రైతులు నేడు చాలా సంతోషంగా సంక్రాంతి పండగ నిర్వహించుకుంటున్నారు. గత ప్రభుత్వం చేసిన మోసాలను రైతులు ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ధాన్యం సేకరించి జగన్ ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోతే మా ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించింది. ధాన్యం సేకరణలో వైసీపీ ప్రభుత్వం అన్నదాతలను మోసం చేసింది. వైసీపీ ప్రభుత్వంలో అన్యాయంగా రద్దు చేసిన అనేక కార్యక్రమాలను పునరుద్ధరించాం. ప్రతినెలా ఒకటో తేదీ నాటికి పెంచిన పెన్షన్లతో ఇళ్లకు వెళ్లి అందిస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రతి కుటుంబానికీ రూ.12 వేలు తల్లికి వందనం పేరుతో ఇవ్వబోతున్నాం. సూపర్ సిక్స్‌లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి మా భూమి మాదే అనే ధైర్యం ప్రజలకు కల్పించాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల పొట్ట నింపే కార్యక్రమం సీఎం చేపట్టారు. వైసీపీ హయాంలో సంక్రాంతి పండగకు స్వగ్రామాలకు వెళ్లలేమని ఏపీ ప్రజలు బాధపడేవారు. నేడు ఊరూరా రోడ్లు వేయడంతో సొంతూళ్లకు ఆనందంగా వెళ్లారు. ఏపీలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. సంక్రాంతి పండగను సంబరంగా చేసుకుంటున్నారు. పారిశ్రామికంగా ఈ రాష్ట్రం వైసీపీ పాలనలో అధోగతి పాలైంది. కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ విదేశీ పర్యటనలు చేపట్టి పెట్టుబడులను తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో చాలా మంది పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూస్తున్నారు. గత ప్రభుత్వంలో ఓ పరిశ్రమ పెట్టాలంటే తమకేంటని పాలకులు దోచుకున్నారు. 2018-19లో డేటా సెంటర్?కు 130 ఎకరాలు కేటాయిస్తే వైసీపీ పాలనలో అసలు పట్టించుకోలేదు. రాష్ట్రంలో వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళ్లారు. వచ్చే రెండేళ్లల్లో రాష్ట్రంలో లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలంతా పండగ చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే ఏపీ గాడిన పడిందని, అభివృద్ధి జరుగుతోందని ప్రజలు నమ్ముతున్నారు. వైసీపీ నేతలు రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నారు. జగనన్న కాలనీలకు ఖఓంజ- ఎన్టీఆర్ నగర్ పేరు సబబేనని భావిస్తున్నాం. జగన్ ఇప్పుడు కూడా నేర ప్రవృత్తితో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికీ తీరు మార్చుకోకుంటే ప్రజలు ఈసారి మరింత బలంగా బుద్ధి చెబుతారు. మూడు నెలల్లో ప్రభుత్వం పడిపోతుందని జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం. జగన్ పగటి కలలు కంటున్నారా?.. రాత్రి కలలు కంటున్నారా?.. లేక రాజకీయ పరిస్థితులకు మైండ్ చలించి మాట్లాడుతున్నారా? అనే అనుమానం కలుగుతోంది. వైనాట్ 175 అన్న నినాదం ఏమైందో ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలుసు. వైసీపీ నేతల గాలి మాటలను పట్టించుకోమని' చెప్పారు.

# ప్రకృతితో కలసి నడవడమే సంక్రాంతి పరమార్థం !

మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి.



వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి.

# స్వగ్రామంలో బాబు బిజీ

చిత్తూరు,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) :
తిరుపతి, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన స్వగ్రామమైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో బిజీబిజీగా గడిపారు. ఓవైపు కుటుంబ సభ్యులతో కలసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటూనే.. మరో వైపు సొంతూరి అభివృద్ధికి పలు శంకుస్థాపనలు చేశారు. పండుగ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ దంపతులు గ్రామంలో మహిళలకు, పిల్లలకు ఏర్పాటు చేసిన పలు రకాల పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. గతేడాది సోదరుడు రామ్మూర్తినాయుడి మృతితో ఈ పర్యాయం సంక్రాంతికి చంద్రబాబు కుటుంబం స్వగ్రామానికి వస్తుందో రాదోనని అందరూ అనుకున్నారు. అయితే పండుగ జరుపుకొన్నా జరుపుకోకపోయినా ఆనవాయితీ ప్రకారం వచ్చారు. చంద్రబాబు, లోకేశ్ దంపతులతో పాటు ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, వారి చిన్న కుమార్తె తేజస్విని, అల్లుడు ఎంపీ భరత్‌లతో పాటు సన్నిహిత బంధువులు వచ్చారు.

నారావారిపల్లెలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో సోమవారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించగా పరిసర గ్రామాలకు చెందిన మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలను చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, ఆమె తల్లి వసుంధర తదితరులు పరిశీలించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున నగదు బహుమతి అందించారు. అనంతరం పిల్లలకు బెలూన్ బ్లాస్టింగ్, గన్నీ బ్యాగ్ రేస్, మ్యూజికల్ ఛైర్స్, లెమన్ అండ్ స్పూన్, పొటాటో గ్యాదరింగ్ వంటి పోటీలు నిర్వహించారు.



%ఈ పోటీలకు మంత్రి లోకేశ్ కొంతసేపు యాంకర్‌గా వ్యవహరించి పిల్లలను ఉత్సాహపరిచారు. ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలకు బహుమతులుఅందజేశారు. సంబరాల్లో చంద్రబాబు మనవడు దేవాన్ష్ ప్రధానాకర్షణగా మారారు. నారావారిపల్లెతోపాటు పరిసరగ్రామాలకు చెంది న పిల్లలతో కలసి కిందనే కూర్చుని చిట్‌చాట్ చేశారు. వారి పేర్లు, అభిరుచులు తెలుసుకున్నారు. అలాగే తన ఇష్టాలు కూడా వారితో చెప్పారు. పిల్లలతో కొంతసేపు ఫుట్‌బాల్ ఆడారు. అందరికీ షేక్ హ్యాండ్ ఇచ్చి మాట్లాడారు. పిల్లల ఆటల పోటీల్లో తానుకూడా పాల్గొన్నారు. బెలూన్ బ్లాస్టింగ్, గన్నీ బ్యాగ్ రేస్ పోటీల్లో పాల్గొన్న దేవాన్ష్ గన్నీ బ్యాగ్ రేసులో కన్సొలేషన్ బహుమతి గెలుచుకున్నారు. దేవాన్ష్ సాయంత్రం బంధువుల పిల్లలతోకలసి అలంకరించిన ఎద్దులబండిపై గ్రామంలో అటూ ఇటూ తిరుగుతూ అందరినీ ఆకట్టుకున్నారు.

అటు సంబరాల్లో, ఇటు అభివృద్ధి కార్యకలాపాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ చంద్రబాబు తన కోసం వచ్చిన సామాన్య ప్రజల నుంచీ అర్జీలు స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్, డీఐజీ శేముషీ బాజ్‌పాయ్, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గాలి భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకోవైపు.. స్వగ్రామం అభివృద్ధిపై చంద్రబాబు దృష్టి సారించారు. అందులో భాగంగా రేవాండ్స్ కంపెనీ ద్వారా నారావారిపల్లె రైతులు బలరాం నాయుడు, జ్యోతిలకు డ్రిప్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఊరి పరిసరాల్లోని మూడు సచివాలయాల పరిధిలో అర్హులైన రైతులను ఏపీ సూక్ష్మ సాగునీటి పథకం (ఏపీఎంఐపీ) పరిధిలోకి చేర్చాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. అలాగే రూ.4.27 కోట్లతో 33 కేవీ ఇన్‌డోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సబ్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయడంతో పాటు నారావారిపల్లె పరిధిలో 2 వేల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను, డిస్కమ్ సీఎండీ సంతోషరావును ఆదేశించారు.

ఉపాధి హామీ పథకం కింద రూ.3.21 కోట్లతో 26 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పొరుగునే వున్న ఎ.రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ కింద ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేసేందుకు శ్రీసిటీ దత్తత తీసుకునే కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారు. రూ.1.10 కోట్ల వ్యయంతో కంప్యూటర్ ల్యాబ్,



ఐఎఫ్‌పీ ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఏఐ రోబోటిక్ ల్యాబ్, క్రీడా సామగ్రి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు.కుప్పంలో 480 అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, పిల్లల సంక్షేమానికి పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్న కేర్ అండ్ గ్రో సంస్థతో అదే ప్రాజెక్టును తిరుపతి జిల్లావ్యాప్తంగా అమలు చేసేలా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆయన సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేసింది. నారావారిపల్లెలోని 8 కేంద్రాలను తొలుత పైలట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేయాలని ఆదేశించారు.

ఈజీ మార్ట్ సంస్థ- డీఆర్‌డీఏ వెలుగు మధ్య కూడా ఒప్పందం కుదిరింది. దీని ద్వారా నారావారిపల్లె పరిసరాల్లో గ్రామీణ మహిళలు ఇంటివద్ద నుంచే కిరాణా షాపులకు వస్తువులు సరఫరా చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టారు.

నారావారిపల్లె చుట్టూ ఐదు గ్రామాల పరిధిలోని 200 మంది మామిడి రైతులతో ఎఫ్‌పీవో ఏర్పాటుకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలను సీఎం రైతులకు అందజేశారు.

నారావారిపల్లె పరిసరాల్లోని 15 మంది ఎస్సీ డ్వాక్రా సంఘాల మహిళలకు డీఆర్‌డీఏ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ-ఆటోలు అందజేశారు.

# డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంద్రగాంధీ నగర్ లో క్రికెట్ పోటీలు

కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): ఐక్యత కొరకు ఆటలు యువతమైత్రికి బాటలు నినాదంతో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ శంకర్ అధ్యక్షతన మార్కెట్ యాడ్ గ్రౌండ్ నందు క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ మాట్లాడుతూ గత 43 సంవత్సరాల నుండి ఇంద్ర గాంధీ నగర్ లో సంక్రాంతి సందర్భంగా ఆటలు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చాలా ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు ప్రతి సంవత్సరం



నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు. నేడు దేశంలో యువత మొబైల్ గేమ్స్ డ్రగ్స్ నిరుద్యోగంతో తల్లడిల్లి పోతున్నారని ఆవేదన చెందారు. ఫిజికల్ గేమ్స్ ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండడానికి ఉపయోగపడుతుందని అందుకే రోజు మొబైల్ గేమ్స్ ను మానేసి ఫిజికల్ గేమ్స్ ఆడాలని పిలుపునిచ్చారు. ఎవరింటిలో వారు కాకుండా అందరము ఆటపాటలతో సంక్రాంతి సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విక్రమ్, సీనియర్ నాయకులు డేవిడ్ ఇందిరాగాంధీ నగర్ వార్డ్ కార్యదర్శి నవీన్ నాయకులు భరత్ శివ రాజేష్ స్వామి ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష మాజీ డివైఎఫ్ఐ నాయకులు భవాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ముగ్గులతో అలంరించి మహిళలు...

కర్నూలు ప్రతినిధి జనవరి 13(రిపబ్లిక్ న్యూస్): కర్నూలు నగరంలో భోగి పండుగ ను మహిళలు, చిన్నారులు ఉత్సహంగా చేసుకున్నారు. నగరంలోని పలు కాలనీల్లో తెల్లవారుజాము నుంచే మహిళలు రంగురంగుల ముగ్గులు వేయగా, యువకులు భోగి మంటలు వేసుకున్నారు. భోగి సందర్భంగా గంగిరెద్దుల సందడి మొదలైంది.

# కర్నూలు జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి మురళీకృష్ణ



కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు జిల్లా ప్రజలకు కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు మరియు శ్రేయోభిలాషులకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యులు పి.మురళీకృష్ణ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాలలో రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంటలు సంక్రాంతికి ఇంటికి వచ్చి ప్రతి ఇల్లు ధాన్యపు రాశులతో కలకలలాడు తుంటాయని, ఇంటి ముంగిళ్ళలో ముత్యాల ముగ్గులు, గుమ్మడి పూల గొబ్బెమ్మలు గడప గడపకు పసుపు రాసి కుంకుమతో అలంకారాలు, మామిడి తోరణాలు, కొత్త అల్లుళ్ల కొత్త కోడళ్ళు, బంధు మిత్రులకు స్వాగతాలు, భోగిమంటల భగ భగలు, చెడును దహనం చేసి, మంచిని కోరుకొనే పండుగ భోగ భాగ్యాల పండుగ సంక్రాంతి పండుగ నూతన సంవత్సరంలో మొదటి పండుగ అని హిందువులకు అతి ముఖ్యమైన పండుగ ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు.

# నేడే శోభన్ బాబు జన్మదిన వేడుకలు

కర్నూలు. ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): ప్రముఖ సినీ నటులు శ్రీ శోభన్ బాబు గారి జన్మదిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నామని ఎక్స్ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటన లో తెలుపుతూ 14 తారీఖున ఉదయం 9 గంటలకు కర్నూలు నగరంలో ఉన్న శోభన్ బాబు గారి విగ్రహంకు పూల విష్కరణ జరుగుతుందని ఆయన తెలిపారు. సాయంత్రం 6 గంటలకు స్థానిక సునయన ఆడిటోరియంలో శోభన్ బాబు గారి 88వ పుట్టినరోజు వేడుకలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి శోభన్ బాబు అభిమానుల తో పాటు నగర ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.




# తెలుగు లోగిళ్లలో సిరి సంపదలతో పాటు సుఖ సంతోషాలనిచ్చే పండుగ సంక్రాంతి

### ఎస్ వి దంపతులు





కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్) ఈరోజు మాజీ ఎమ్మెల్యే మరియు కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి మరియు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మాజీ అధ్యక్షు రాలు ఎస్ వి విజయ మనోహరి మరియు యువ కిశోరం ఎస్ వి జనక దత్తా రెడ్డి తమ స్వగృహం నందు భోగి పండుగను పురస్కరించుకొని బోగి మంట తో సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరములో వచ్చే తొలి పండుగగా సంక్రాంతిని జరుపుకుంటారని ఈ పండుగ మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఈ పండుగ గ్రామీణ ప్రాంతాలలో రైతులు పండించిన పంటలు రావడం తో పాటు నగరాల లో స్థిర పడిన ప్రజలు కూడా పెద్ద ఎత్తున గ్రామ ప్రాంతాలకు తరలి వెళ్లి తమ కుటుంబ సభ్యులతో జరుపుకునే ఏకైక పండుగ సంక్రాంతి అని అన్నారు. ఈ సంక్రాంతి పండగ అందరి ఇళ్లలో ఆనందాలను నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి షరీఫ్, కోశాధికారి కల్లా నరసింహ రెడ్డి సెక్రెటరీ సర్వేశ్వర రెడ్డి పత్తా బాషా , కల్లా నాగవేణి రెడ్డి , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మరియు ఎస్వీ యూత్ పాల్గొన్నారు.

# భోగి మంటల్లో కరెంటు చార్జీల బిల్లులు వేసి తగలబెట్టి కూటమిప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేసిన శ్రీరామ్ నగర్ ప్రజలు. : సి పి ఎం

కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): కర్నూల్ నగరంలోని 23వ వార్డు శ్రీరామ్ నగర్ సిపిఎం పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లుపెట్టేవిధానాన్నిమానుకోవాలని కోరుతూ భోగిమంటలో కరెంటు బిల్లులు వేసి తగలబెట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈకార్యక్రమానికి %ఖ%.నాగేంద్ర అచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులుమాట్లాడుతూ సంక్రాంతి భోగి పండుగను ఎంతో సంబరంగా ఆనందంగా జరుపుకుంటారు. పంటలు పండించిన కొత్తధాన్యం ఇంటికి వచ్చి ప్రజలు పిండి వంటలతో రకరకాలుగా వంటలు చేసుకునిబంధుమిత్రులతో సంతోషంగా ఉంటారు. కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్రాంతి పండుగ సంతోషం ప్రజలకు దూరమైపోయింది. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం వలన సామాన్య పేద,మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో పిండి వంటలు చేసుకొని సంతోషంగాతినే పరిస్థితి లేకుండా పోయింది. దీనికి తోడు కరెంటు ట్రూ ఆఫ్ చార్జీల



పేరుతో ప్రజల పై20వేల కోట్ల రూపాయల భారాలు వేసి కరెంటు చార్జీలు పెంచి ప్రజలకు సంక్రాంతి పండగ ఆనందం లేకుండా చేశారు. కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారము కరెంటు చార్జీలు పెంచమని చెప్పి మాట తప్పడం చాలా దుర్మార్గం పెంచిన కరెంటు ట్రూ ఆఫ్ చార్జిలను వెంటనే రద్దు చేసి మాట నిలబెట్టుకోవాలి. ప్రజలకుఇచ్చినమాటనిలబెట్టుకుంటారా లేక మాట నిలబెట్టుకోలేక చరిత్ర హీనులు అవుతారా ఆలోచించుకోండని, పెట్టుబడి దారి అదానీ పక్షాన ఉంటారా లేక ప్రజల పక్షాన ఉంటారా తేల్చుకోవాలని ఆయన హెచ్చరించారు . ఏమాత్రం ప్రజల పైన ప్రేమ ఉన్న కరెంటు ట్రూ ఆఫ్ చార్జీలను వెంటనే రద్దుచేసి, కరెంటు చార్జీలు తగ్గించి, స్మార్ట్ మీటర్ల పెట్టే విధానాన్నిమానుకోవాలని డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు ఆర్ నలిని, సోమేశ్వరి.నాగలక్ష్మి,లీలావతి, రాణమ్మ,.లక్ష్మీదేవి, వై. హరిత, రేణుకమ్మ, వై.లక్ష్మీదేవి జి. లక్ష్మీదేవి, కే. మద్దిలేటికే. మహేష్ సూర్యనారాయణ, గౌతమ్,శేషాద్రి,రాముడు, చిరంజీవి, జి.వెంకటేష్ విరుపాక్షి,సన్నీ,నాగేంద్ర మొదలగు పాల్గొన్నారు.

# నయనందకరంగా ముగ్గుల పోటీలు

### పోటీలను ప్రారంభించిన టీజీ. రాజ్యలక్ష్మి.

కర్నూలు ప్రతినిధి జనవరి 13(రిపబ్లిక్ న్యూస్) స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో సోమవారం డి.వి.ఆర్.బ్రాడ్బ్యాండ్ ఆధ్వర్యంలో టీజీవీబీ సహకారంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు నయానందకరంగా సాగాయి. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి ఉట్టిపడే విధంగా మహిళలకు సాంప్రదాయ ముగ్గు పోటీలను ఏర్పాటు చేయటం సంతోషం అన్నారు. అనంతరం డివిఆర్ బ్రాడ్ బ్యాండ్ అధినేత డి.వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పండుగల ప్రాముఖ్యత రాబోయే తరాల వారు తెలుసుకునే విధంగా సాంప్రదాయం ఉట్టిపడే విధంగా పోటీలను



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీల్లో నెగ్గిన వారికి ఓపెన్ ప్లాట్, ఎలక్ట్రికల్ స్కూటీ, సోఫా సెట్టు సారీస్ లతో పాటు కన్సోలేషన్ బహుమతులు, పాల్గొన్న వెయ్యి మందికి రైస్ కుక్కర్లు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలకు సహకరించిన కో స్పాన్సర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 15వ తేదీన



ఇదే స్టేడియంలో జబర్దస్త్ సినీ యాంకర్ తో డాన్సర్ల , కల్చరల్ ప్రోగ్రామ్లతో నగర ప్రజలను అలరించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మహేష్ వెంకటేశ్వర్ రెడ్డి రామాంజనేయులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు నగరంలోని రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణమత్సవం

కర్నూల్ ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): కర్నూల్ నగరంలోని స్థానిక పాత బస్టాండ్ దగ్గర వెలసిన రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో అత్యంత వైభవపేతంగా శ్రీ గోదాదేవి గ రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం భావసార క్షత్రియ మండలి వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. శ్రీ గోదాదేవి రంగనాథ స్వాముల కళ్యాణానికి శ్రీ లలితా పీఠం అధ్యక్ష పీఠాధిపతి గురు మేడా సుబ్రహ్మణ్యం స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు పొందడానికి వచ్చిన అశేష భక్తజన సందోహాన్ని చూసి సాక్షాత్తు ఆ దేవ దేవున్ని చూసినట్లుగానే కన్నుల పండుగగా ఉందని ఆయన తెలిపారు. గోదాదేవి రంగనాథ స్వాముల వారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ ఆయురారోగ్యాలు మరియు సుఖశాంతులను ప్రసాదిస్తారని స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, అదేవిధంగా



ఎక్కడైతే హరినామ సంకీర్తనలు ఉంటాయో అక్కడ సాక్షాత్తు శ్రీహరి కూర్చుని వింటూ ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవసార క్షత్రియ మండలి కర్నూల్ పట్టణ అధ్యక్షులు రవిశంకర్ రావు మాట్లాడుతూ ఈరోజు శ్రీ పాండురంగ స్వామి దేవాలయం నందు గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం నెల రోజులుగా ఘనంగా జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి కూడా ఘనంగా జరుపుతున్నామని ఆయన అన్నారు. దేవాలయం నిర్మాణం కోసం కృషి కై పాటుపడిన భక్తులందరినీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా శ్రీశైలంలో అన్నదాన సత్రం నిర్మాణానికి కూడా కృషి చేసామన్నారు. భక్తుల సౌకర్యార్థం కొరకు సమాజ హితం కోసమే పని చేస్తానని కుల మతాలకతీతంగా నీతి నిజాయితీకి మారుపేరని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకంగా తిరుపతి నుండి వచ్చిన స్వామిజీ యొక్క గాన కచేరిలు భక్తులందరికీ అలరించాయన్నారు. ఈ కార్యక్రమంలో భావసార మహిళా మండలి ప్రెసిడెంట్ శకుంతలా బాయి జిల్లా అధ్యక్షులు శివశంకర్ వైస్ ప్రెసిడెంట్ నాగోజీరామ, బాలాజీ కమిటీ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, సుందర్ రావు కమిటీ సభ్యులు రామ్, రాజేష్, పవన్, శంకర్, ప్రకాష్, రుక్మిణి పాండురంగ స్వామి భజన మండలి సభ్యులు మరియు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం వీక్షించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు.

## మహానందిలో నంద్యాల ఆర్డీవో పూజలు



మహానంది, జనవరి 13 ( రిపబ్లిక్ న్యూస్):
నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం మహానందిలో పూజలు నిర్వహించారు. మహానందీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన వారికి ఆలయ ఏఈఓ ఎరమల మధు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం అలంకార మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించారు.

## సెయింట్ యాన్స్ మనో వికాస కేంద్రంలో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం

**అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి**

**సౌజన్యం: భవనాసి నాగ మహేష్**



అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ కు నివాళులర్పిస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు.

**నంద్యాల జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) :** అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి పురస్కరించుకుని సోమవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోపవరం సమీపంలోని సెయింట్ యాన్స్ మనోవికాస కేంద్రంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ యువజన సభ్యుడు భవనాసి సాయి హితేష్ పుట్టినరోజు సందర్భంగా, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు నిత్యావసర కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, లయన్స్ క్లబ్ యువజన సభ్యులు డాక్టర్ భవనాసి శశాంక్, భవనాసి సాయి శ్రీ హిత్, సెయింట్ యాన్స్ మనోవికాస కేంద్ర స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫ్రాన్సిస్ కళ్యాణి పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో చిన్నారులకు సామూహిక భోగి పళ్ల కార్యక్రమం





మహానంది, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్): భోగి పర్వదినం సందర్భంగా మహానంది క్షేత్రంలో సోమవారం వేకువ జామున ఆలయ మహాద్వారం ముందు భోగి మంటలు వేసి సంక్రాంతి ఉత్సవాలను ప్రారంభించారు. ఈవో నల్ల కాలువ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ వేదపండితులు, అర్చకులు విశేష పూజలు చేపట్టారు. అలాగే సాయంత్రం చిన్నారులకు సామూహిక భోగి పళ్ల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మొదటిసారి భోగి మంటలు, భోగిపళ్ళ కార్యక్రమాన్ని, టిడిపి నేత రామలింగారెడ్డి, ఏఈఓ మధు, మహానంది టిడిపి నాయకులు , ఆలయ అధికారులు పాల్గొన్నారు నిర్వహించడంతో స్థానికులతో పాటు భక్తులు హర్షం వ్యక్తం చేశారు

## శ్రీ మహానందీశ్వర స్వామి వారికి వైభవంగా అన్నాభిషేకం

**- ఆలయంలో ఘనంగా నిర్వహించిన భోగి మంటలు.**

**- శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామి వార్ల ఉత్సవర్లను పల్లకి సేవ నిర్వహించారు.**







మహానంది, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):
ధనుర్మాస ప్రయుక్త వార్షిక ఆర్ద్రోత్సవం సందర్భంగా మహానంది క్షేత్రంలో లోక కల్యాణార్థం . ఆదివారం రాత్రి 12-00గంటల నుంచి నిన్న తెల్లవారు 5-30 గంటల వరకు శ్రీ మహానందీశ్వర స్వామి వారికి వైభవంగా అన్నాభిషేక కార్యక్రమం జరిగింది.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవాచనం, పీఠార్చనలు చేసి మహాన్యాస పఠనం అనంతరం షుమారు 200 కేజీలకు పైగా అన్నప్రసాదమును మడితో తయారుచేసి వేదమంత్రాలు అన్నసూక్తాలతో అభిమంత్రణ అనంతరం వైభవంగా అన్నాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం హైదరాబాద్ వాస్తవ్యులు వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతుల సహకారంతో జరిగింది.ఇందులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆర్ద్రా దర్శనం చేసుకున్నారు. అన్నాభిషకం అనంతరం శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామి వార్ల ఉత్సవర్లను పల్లకి పై ఉంచి ఉత్తర ద్వారంలో పూజ నిర్వహించడమైనది. పలు ప్రాంతాల భక్తులు ఉత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# కురవలందరూ కలిసి ఉండాలి.

## కురవ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్. దేవేంద్రప్ప.





కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): కురవ కులస్తుల సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర కురవ కార్పోరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప కర్నూలు లో అన్నారు. కర్నూలు లోని బీరప్ప స్వామి దేవాలయం లో మాదారికురవ, మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా దేవేంద్రప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురవలకు సబ్సిడీపై లోన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకుని పోయామని అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. గొర్రెల కాపరులైన కురవలకు గొర్రెలను ఏర్పాటు చేసుకునేందుకు లోన్లు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కర్నూలు జిల్లాకు వంద గొర్రెల యూనిట్లు ఇచ్చారని మార్చి నెల తర్వాత ఇంకా పెంచుతామని దేవేంద్రప్ప అన్నారు. బీసీలందరికీ రెండు లక్షల రూపాయల సబ్సిడీ తో నాలుగు లక్షల రూపాయల లోన్ ఇస్తున్నారన్నారు. కార్పోరేషన్ చైర్మన్ లకు సైతం జీతాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కిందన్నారు. కురవ సంఘం నగర కమీటీ అధ్యక్షుడు ఎల్లప్ప మాట్లాడుతూ 34 సంవత్సరాల అనుభవం ఉన్న ఏకైక సంఘం కురవ సంఘం అన్నారు. జిల్లా లో కురవలందరూ ఓకే సంఘంలో ఉండి కులస్థుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కర్నూలు ఎంపీ సీటు ను కురవలకు రావడానికి కురవ సంఘం ఎంతో కృషి చేసిందన్నారు.

## కరెంట్ చార్జీలు తగ్గించకుంటే బషీర్బాగ్ ఉద్యమం తిరిగి ప్రారంభిస్తాం: సిపిఎం హెచ్చరిక






కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గనుక కరెంట్ చార్జీలు తగ్గించకుంటే బషీర్బాగ్ ఉద్యమాన్ని పునరావృతం చేస్తామని సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎస్ ఎం డి షరీఫ్, డి అబ్దుల్ దేశాయ్ లు హెచ్చరించారు. కర్నూలు నగరంలో రెండు ప్రాంతాలలో అంబేద్కర్ సర్కిల్ , మండి బజార్ సర్కిల్ లా లో భోగి మంటలలో విద్యుత్ బిల్లుల దహన కార్యక్రమం, శ్రీనివాసులు, రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆరు నెలల లోపల దాదాపు 20 వేల కోట్ల రూపాయల కరెంటు చార్జీల భారం మోపడమే కాకుండా, స్మార్ట్ మీటర్లను పెట్టాలని ట్రూ పప్ చార్జీల పేరుతో ప్రజల నుండి సంపదన సృష్టించాలని, కుట్ర పన్నుతున్నదని అందులో భాగంగానే, కర్నూలులో ఊరు బయట కార్బైట్ ఫ్యాక్టరీ దగ్గర విద్యుత్ బిల్లుల పెంచడంపై ప్రజాభిప్రాయాన్ని తూతూ మంత్రగా కొనసాగించిందని ,దీన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తా ఉన్నామని, ప్రజా మధ్యలో ప్రజాభిప్రాయాన్ని సేకరించాలి తప్ప ప్రజలు లేని చోట ప్రజాభిప్రా సేకరణ చేయడం సరైంది కాదని వారు ఘాటుగా విమర్శించారు. విద్యుత్ మీటర్లను మార్చి స్మార్ట్ మీటర్లుగా ఏర్పరిచి ,ఉదయం ఒక రేటు మధ్యాహ్నం ఇంకొక రేటు ,రాత్రి మరో రేటు బిల్లులు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల నడ్డి విరగొట్టడమే తప్ప మరొకటి కాదని వారు దుయ్యబట్టారు. కరెంట్ చార్జీలు పెంచేదే లేదని ఎలక్షన్ల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం, ఏరు దాటే అంతవరకు ఓడ మల్లన్న ఏరు దాటినాక బోడి మల్లన్న అన్నా చందంగా ,చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వ్యవహారం ఉందని, డిప్యూటీ సీఎం దినికి పవన్ కళ్యాణ్ సపోర్ట్ చేయడం చాలా విడ్డూరంగా ఉందని ,వారు నిప్పులుచేరి గారు. నేను జనసేన పార్టీ పెట్టింది ప్రశ్నించడానికి అని చెప్పిన పవన్ కళ్యాణ్ ప్రజల పైన మోయలేని, విపరీతంగా భారాలు వేస్తున్న ఎందుకు నోరు మూసుకొని ఉన్నాడు అని వారు ప్రశ్నించారు.ప్రజల పైన భారాలు వేసుకుంటూ కూటమి ప్రభుత్వం గనక పోతే ,సిపిఎం పార్టీగా చూసి సహించేదే లేదని బషీర్బాగ్ ఉద్యమాన్ని పున్నారావృతం చేస్తామని వారు హెచ్చరించారు. భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల దహన కార్యక్రమంలో స్థానిక నాయకులు జయ్యమ్మ నాగరాజు మహమ్మద్ హుస్సేన్, శాలి భాషా ఈశ్వర్, అజీజ్ ,శ్రీనివాసులు, గోపాల్ చిన్న రాజు, చాంద్ భాషా, బజారన్నా,కోటి, బబులి తదితరులు పాల్గొన్నారు

## డివిఆర్ బ్రాడ్బ్యాండ్ సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలను ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి.

**ఈనెల 15వ తేదీ జరిగే బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ , రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్న డివిఆర్ బ్రాడ్బ్యాండ్ అధినేత డి. వెంకటేశ్వర్ రెడ్డి.**





కర్నూలు, ప్రతినిధి జనవరి 13 .( రిపబ్లిక్ న్యూస్): కర్నూల్ నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో డివిఆర్ బ్రాడ్బ్యాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పర్వదిన ప్రాధాన్యతను వివరిస్తూ గంగిరెద్దుల విన్యాసాలు, భోగి మంటలు, హరిదాసుల కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిరుచులకు తగిన విధంగా ముగ్గులు వేసి విజయవంతం చేశారు. మహిళలు వేసిన ముగ్గులను ముఖ్య అతిథి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి పరిశీలించి మహిళలను అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డివిఆర్ బ్రాడ్బ్యాండ్ అధినేత డి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మార్గదర్శనంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. గతంలో 2020 సంవత్సరంలో కూడా తమ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు జరిగే ముగ్గుల పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ,రాష్ట్ర మంత్రి టీజీ భరత్ హాజరై మహిళలకు బహుమతులను ప్రధానం చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు అంగీకరించినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని వెల్లడించారు. ముగ్గుల పోటీలలో 1000 మంది మహిళలు పాల్గొన్నారనీ, పాల్గొన్న ప్రతి ఒక్కరికి మూడు లీటర్ల రైస్ కుక్కర్ అందజేస్తామని చెప్పారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతిగా ఓపెన్ ప్లాట్, రెండో బహుమతిగా ఈ బైక్, మూడో బహుమతిగా సోఫా సెట్, నాలుగో బహుమతిగా పావు కిలో వెండి తో పాటు మరో 30 బహుమతులను అందజేస్తామని చెప్పారు. గతంలో జిల్లా స్థాయిలో ముగ్గుల పోటీల నిర్వహించామని కానీ ఈసారి కర్నూలు మహిళలను దృష్టిలో ఉంచుకొని కర్నూలు నగరం తో పాటు పది కిలోమీటర్ల పరిధిలో ఉన్న వారిని మాత్రమే పాల్గొనేలా పోటీలు నిర్వహించామని వివరించారు. ఈనెల 15వ తేదీ జరిగే బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు జబర్దస్త్ కళాకారులచే వినోద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ రష్మి గౌతమ్ ,యాంకర్ దీప్తి నల్లమోతు, సింగర్లు హనుమాన్, సాయి శిల్ప, జబర్దస్త్ కళాకారులు కెవ్వు కార్తీక్ ,వినోద్, శాంతి స్వరూప్, సుకరాజు, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అనంతరం డివిఆర్ సిటీ డిజిటల్ జనరల్ మేనేజర్ ఎస్.కె మహేష్ మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేపట్టిన సక్సెస్ ఫుల్ గా చేయడం డివిఆర్ గ్రూప్ సంస్థల అధినేత డి వెంకటేశ్వర్ రెడ్డికి సాధ్యమని చెప్పారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా సాధారణంగా ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు ముగ్గులు వేస్తారని ,అలా కాకుండా అందరినీ ఒకచోట చేర్చి సామూహికంగా ముగ్గులు వేసేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అని చెప్పారు. ముగ్గుల పోటీల నేపథ్యంలో ఈ ప్రాంగణం పండగ వాతావరణం సంతరించుకుందని వివరించారు .పోటీల్లో పాల్గొన్న వారికి ప్రత్యేక ప్రత్యేక బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేస్తామని వివరించారు.

# విద్యుత్ ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలి!

**ఆదాని ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి! - స్మార్ట్ మీటర్లు పేద ప్రజలకు బిగించకూడదు!!**






కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యరాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు తెల్లవారు జామున 5:30 గంటలకు కలెక్టరేట్ ముందు భోగి మంటలు వేసి మంటలలో పెరిగిన కరెంటు చార్జీల బిల్లులను దగ్ధం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి కె భారతి, అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారుసిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి శ్రావణి ఐద్వా రాష్ట్ర నాయకురాలు నిర్మల పాల్గొని వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు లోపే రెండుసార్లు కరెంటు చార్జీలు పెంచి పేదలపై దాదాపు 17 వేల కోట్ల రూపాయలు దారాలు మోపి డిసెంబర్ జనవరి నెలల బిల్లులు ఒక్కొక్కరికి రెండు వింతలు కరెంట్ బిల్లులు పెరిగాయని ఈ విధానం తక్షణమే ఉపసంహరించుకోవాలని అధికారంలో లేనప్పుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఏ హామీ ఇచ్చాడో గుర్తు చేసుకోవాలని ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై బాదుడే బాదుడు అని ప్రచార సభలలో చెప్పినటువంటి చంద్రబాబు మరి ఏడు నెలల కాలంలో 17 వేల కోట్లు పేదలపై భారాలు మోపడం మరి దీనిని చంద్రబాబు నాయుడు గారి భాషలో దీని పేరు వీరాబాదుడని అని అంటున్నావ్ వచ్చే నాలుగున్నర సంవత్సరకాలంలో మరి ఎన్నిసార్లు చార్జీలు పెంచాలో పేదల ఒకసారి ఆలోచన చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఆదానిపై అవినీతి కేసులు నమోదయి ప్రపంచవ్యాప్తంగా ఆదాని మోసగాడని చెబుతుంటే కూడా మన పాలకులు ఆదానితో చేసుకున్న షేకి ఒప్పందం రద్దు చేసుకోకపోవడం చాలా దారుణమని తక్షణమే ఆదానితో చేసుకున్న అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేసుకోవాలని అధికారంలో లేనప్పుడు యువ్వగలం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసిన నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు ఎక్కడైనా రైతు మోటార్లకు బిగిస్తే పగలగొట్టండి అని చెప్పి ఆనాడు పాదయాత్ర సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. అదే నారా లోకేష్ ఇప్పుడు క్యాబినెట్ మంత్రిగా ఉండి మరి ఇప్పుడు ఎందుకు స్మార్ట్ మీటర్ల గురించి మాట్లాడడం లేదని పాలకుల విధానాల మాటలు పసిగట్టలేనంత కాలం పేద ప్రజలు మోసపోతూనే ఉంటారని కావున తక్షణమే పెరిగిన కరెంటు చార్జీలను ఉపసంభరించాలని ఆదానితో చేసుకున్న ఒప్పందాలన్నీ కూడా రద్దు చేసుకోవాలని స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని మానుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఎస్ గిడ్డమ్మ ఎఐటియుసి నగర డిప్యూటీ కార్యదర్శి అంజి మహిళా సంఘం నగర నాయకులు సులోచనమ్మ ఆశా బేగం సోఫియా పావని నాగేంద్రమ్మ రబియా విజయ సువర్ణ సిపిఎం ప్రజా సంఘాల నాయకులు రామకృష్ణ ఆనంద్ బాబు కె వి నారాయణ గురు శేఖర్ నగర కార్యదర్శి రాజశేఖర్ నగేష్ రామన్న తదితరులు ఈ భోగిమంటల కార్యక్రమం లో పాల్గొన్నారు.

# కోళ్ల పందేల బరిపై దాడులు..

## బైకులు స్వాధీనం

**- 12 మందిని అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు**

**- 20 బైకులు, ఐదు కోళ్లు స్వాధీనం - ఐదు పందెం కోళ్లు పట్టివేత**

**- పరారైన పలువురు పందెం రాయుళ్లు**



మహానంది, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):
మహానంది మండలం బసవాపురం గ్రామం సమీపంలో ఉన్న పంట పొలాల్లో నిర్వహిస్తున్న కోళ్ల పందేల బరిపై సోమవారం మహానంది పోలీసులు దాడులు నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా కోళ్ల పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి, పోలీసులు దాడి చేసి 20 బైకులు, ఒక ఆటో, ఐదు కోళ్లు, 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టుబడిన వారి నుంచి రూ. 23, 500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వారిపై గ్యాంబ్లింగ్ యాక్ట్ మేరకు కేసులు నమోదు చేశామని చెప్పారు. పోలీసులు నిర్వహించిన దాడుల్లో మరికొందరు తప్పించుకున్నారని, త్వరలోనే వారి వివరాలు గుర్తించి పట్టుకుంటామని అన్నారు.

# మహానందిలో భక్తజన సందడి

**- ఉదయం నుంచి రాత్రి వరకు కిటకిటలాడిన మహానంది**



మహానంది, జనవరి 13, (రిపబ్లిక్ న్యూస్):
భోగి పర్వదినం, ఆరుద్ర నక్షత్రం, సోమవారం పురస్కరించుకొని మహానంది ఆలయం భక్తులతో సందడిగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు భక్తజన సంద్రంగా మారాయి. ఆలయానికి వచ్చిన భక్తులు కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కామేశ్వరి దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, అర్చనలు చేశారు. సోమవారం కావడంతో వేకువజామున నుంచే దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయ ఈఓ నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు. సాధారణంగా మధ్యాహ్నం ఆలయ తలుపులు మూసివేయాల్సి ఉండగా భక్తులు అధిక సంఖ్యలో రావడంతో నిరంతరంగా దర్శనం ఏర్పాటు చేశారు. మహానంది అలయంతో పాటు మహానందిలో ఉన్న వినాయకనంది, గరుడ నంది క్షేత్రాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ఆర్జిత సేవా టికెట్లు, వసతి గృహాలు, ప్రసాదాల విక్రయ విభాగాల ద్వారా ఆలయానికి ఒకేరోజు సుమారు రూ. 10 లక్షల వరకు ఆదాయం సమకూరినట్లు ప్రాథమిక సమాచారం.

# వామపక్షాల ఆధ్వర్యంలో భోగిమంటలో విద్యుత్ బిల్లుల దగ్ధం

**డి గౌస్ దేశాయి సిపిఎం జిల్లా కార్యదర్శి**






కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్): నూతన సంవత్సరంలో వచ్చిన మొదటి పండుగను ప్రజలు సంతోషంతో చేసుకోవడానికి వీలు లేకుండా గత ప్రభుత్వం రగిలించిన విద్యుత్ మంటలను, కూటమి ప్రభుత్వం ఆర్పే ప్రయత్నం చేయకుండా ఆజ్యం పోస్తోందని, విద్యుత్తు మంటలను ఆపకపోతే ప్రజలే తిరగబడతారని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి హెచ్చరించారు.. సోమవారం భోగి పండుగను పురస్కరించుకొని తెల్లవారుజామున 6 గంటలకు కర్నూలు నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు సిపిఎం, సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు వేసి నిరసన తెలియజేశారు. సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, ఐద్వా సీనియర్ నాయకులు పి నిర్మల, మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు.... రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ, సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి యం రాజశేఖర్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపిందని, తనకు అధికారమిస్తే ఆ భారాన్ని తగ్గించడంతోపాటు భవిష్యత్తులో ఎలాంటి చార్జీలు పెంచనని హామీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, నాలుగు నెలల్లోనే 20వేల కోట్ల విధ్యుత్ భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. బాదుడే బాదుడంటూ వీధి వీధినా తిరిగిన పార్టీ ట్రూ అప్ చార్జీల పేరుతో తిరిగి బాది ప్రజలను మోసం చేస్తుందన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొడతామన్న నాయకులు, నేడు అవే స్మార్ట్ మీటర్లను ప్రజలకు అబద్ధపు సమాచారంతో మెడలకు ఉరి తాళ్ళలా బిగిస్తున్నారన్నారు. గత ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను తీసుకుని వచ్చి ప్రజల నడ్డి విరిచిన ఘనత చంద్రబాబుదేనని, వామపక్షాల ఆధ్వర్యంలో ముగ్గురు నాయకుల బలిదానంతో నాటి సంస్కరణలను తిప్పి కొట్ట గలిగామన్నారు. అధికారంలో ఉన్నది ఏ ప్రభుత్వమైనా 15 సంవత్సరాల పాటు విద్యుత్ బారాల జోలికి వెళ్ళనివ్వకుండా ఆ ప్రజా ఉద్యమం కృషి చేసిందన్నారు. నేడు అదే బాటలో పాలకుల వైఖరి కొనసాగుతోందని, కార్పొరేట్ల బోజ్యం కోసం కృషిచేసిన వైసిపి సన్నాయి నొక్కులు నొక్కుతూ ప్రజా ఆందోళనలకు దూరంగా ఉంటోందన్నారు. సెకీ ఒప్పందాల రచ్చ ప్రపంచమంతా చర్చ జరిగినా, నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా ఎవరికివారు తేలు కుట్టిన దొంగల్లా ఉన్నారన్నారు. ప్రజలపై వేసిన, వేయబోతున్న విద్యుత్ బారాలను రద్దు చేయకపోతే ప్రజలంతా ఐక్యమై తిరగబడే రోజు మరి ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటియుసి నగర అధ్యక్షులు రామాంజనేయులు, వ్యకాసం, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, ఆర్వీఎస్, కేజీబీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కెవి నారాయణ, ఎండి ఆనంద్ బాబు, వై నగేష్, సి గురు శేఖర్, ఎన్ జి కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు రంగప్ప, సాయి ఉదయ్, ప్రజా సంఘాల నాయకులు నరసింహ, ఎల్లా గువేరా, శేషాద్రి మునిస్వామి, రామకృష్ణ, కృష్ణ తోపాటు మరో వంద మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానందిలో అగరబత్తీల విక్రయ కేంద్రం ప్రారంభం





మహానంది, జనవరి 13,( రిపబ్లిక్ న్యూస్)
మహానంది ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన అగర బత్తీల విక్రయ కేంద్రాన్ని సోమవారం సాయంత్రం ప్రారంభించారు. టెండరుదారుడు కనమర్లపూడి మస్తాన్ రావు ఆధ్వర్యంలో ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, టీడీపీ నేత రామలింగారెడ్డి, ఏఈవో మధు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. ఏడాదికి రూ.9.10 లక్షల హెచ్చు పాటతో మస్తాన్ రావు దక్కించుకున్న విషయం తెలిసిందే. అగర బత్తీల విక్రయ కేంద్ర నిర్వాహకులు కనమర్లపూడి మస్తాన్ రావు మాట్లాడుతూ మహానంది ఆలయంలో కొలువైన శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారితో పాటు కోదండ రామాలయం, వినాయక నంది తదితర ఆలయాల్లో స్వామి అమ్మవారి అలంకరణ నిమిత్తం ఉపయోగించిన వివిధ రకాల పుష్ప మాలలతో తయారుచేసిన సుగంధ పరిమళాల అగరబత్తీలను శ్రీ మహానందీశ్వర స్వామి వారి పేరుతో విక్రయించనున్నట్లు చెప్పారు. జవ్వాదు, సంపంగి, మల్లె, చందనం, గులాబీ, మొగలి రకాల బత్తీలను భక్తులకు అందుబాటులో ఉంచుతామన్నారు. స్వామి, అమ్మవార్లకు అలంకరించిన పుష్పాలను మూడు రోజులపాటు ఎండబెట్టి వాటిని పొడి చేసి వాటికి కావలసిన ద్రవ్యాలను కలిపి ఆ మిశ్రమముతో తయారుచేసిన అగరబత్తీలను భక్తులు గృహాల్లో వెలిగించుకోవడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు.

# పాములపాడు తహసిల్దార్ సుభద్రమ్మ భర్త మనోహర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టేకూరి.నాగేశ్వరరావు, టిడిపి నాయకులు.



పాములపాడు జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్):- నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజవర్గం, పాములపాడు మండల తహసిల్దార్ సుభద్రమ్మ భర్త ఎం.మనోహర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మరియు గ్రామ, మండల నాయకులు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు, గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, ఆత్మకూరు రూలర్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు, సాగునీటి సంఘం డిసి వైస్ ప్రెసిడెంట్- ఆల్ఫ్రెడ్, ఎంపిటిసి- బోనాల.నాగలక్ష్మమ్మ, బోనాల భాస్కర్, నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కె.మోహన్ గౌడ్,గంటా.రమేష్, గంటా.మధు సుధాకర్, రిటైర్డ్ టీచర్ వై.దానమయ్య, లానిన్ బాబు,ఆదిరెడ్డి,నెమలి రమణారెడ్డి, గాండ్ల ఈశ్వర్ రాధా, సుబ్బారావు, అల్లి భాష,రత్నాకర్,సత్యరాజు,డాక్టర్ మణిరాజు, నాగరాజు,శాంతయ్య, వేమారెడ్డి, నాగేశ్వరావు నాయక్, గుర్రం బండి రాముడు, చిన్నస్వామి ఆచారి, బోయ.శివకుమార్ ,డీలర్ మధు, మంగలి.రామచంద్రుడు, గాండ్ల భాస్కర్ ,గాండ్ల ప్రసాదు, కమ్మరి బాలకృష్ణ, చాకలి చెన్నయ్య, పింజరి పీరుసాహెబ్, జీవన, జమ్మి శ్రీనివాసులు, పింజరి మౌలాలి, యువరాజు, నాగరాజు, స్వాములు, సుందరరాజు, ప్రసాదు, జనసేన శేషు, శ్రీధర్, విశ్వనాథం, చంద్ర, నాగరాజు, బోయ కృష్ణ, బోయ నాగశేషులు, సుగాలి నాగ స్వామి, రాజేష్, బాలస్వామి, మల్లికార్జున నాయుడు, లక్ష్మన్న నాయక్, చంద్రశేఖర్ గౌడ్, చాకలి వెంకటసుబ్బయ్య, ప్రభాకర్, వెంకటేష్, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, సోషల్ మీడియా ప్రతినిధి వెంకటశివుడు, రెవెన్యూ డిపార్ట్మెంట్ తహసీల్దార్లు, ఆర్ఐలు, వీఆర్వోలతో కలిసి ఆయన స్వగ్రామం వేంపెంట గ్రామానికి వచ్చి మనోహర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నాయకులందరూ ఆయన కుటుంబం తహసిల్దార్ సుభద్రమ్మ ను, ఇద్దరు కుమార్తెలను, కుమారున్ని ఓదార్చడం జరిగింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనోహర్ క్లాస్మేన్స్ ఫ్రెండ్స్ చాలామంది, మరియు బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ రైతు సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగ సంక్రాంతి ఉత్సవాలు

## ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చినప్పుడే ఆనందంగా పండగ-ప్రభాకర్ రెడ్డి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కర్నూలు ప్రతినిధి జనవరి 13 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు పాట ఆట మాట కార్యక్రమాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారుల తో నాటికలు పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్చాల గ్రామంలో కుల మతాలకతీతంగా ప్రజలందరూ ఐక్యంగా సంతోషంగా అందరూ కలిసి ఆనందంగా సంక్రాంతి సంబరాలు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ గ్రామంలో రైతుల సమస్యలు వచ్చిన ప్రజల సమస్యలు వచ్చినా ఇక్కడున్నటువంటి విద్యార్థి యువజన సంఘం నాయకులు ముందుండి ఆ సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేయడం అభినందనీయమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల కష్టపడి పనిచేసినటువంటి రైతులకు వ్యవసాయ కూలీలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు ఎన్నికల్లో పుటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఉంటే సంక్రాత్రి పండగ సంతోషంగా ఆనందంగా జరుపుకునే వాళ్ళమని







తెలిపారు గత ప్రభుత్వంలో 1750 కోట్ల లంచం తీసుకొని ఆదానితో సోలార్ ఒప్పందం చేసుకోవడం వల్ల ఈరోజు ప్రజలు భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ భారాలకు కారణమైన సఖీ తో చేసుకున్న సోలార్ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని అలాగే ప్రజలపై వేస్తున్న ట్రోచార్జీలను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఈ ప్రభుత్వం రోజు ఒకరిని ఒకరు పొగుడుకోవడం నిందించుకోవడం తప్ప ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు ఎక్కడ జరిగిందని నిలదీశారు మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారు. ఎక్కడ వేశారని ప్రశ్నించారు తల్లికి వందనం రైతు మిత్ర ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించారు ఇవన్నీ అమలు అవుతేనే ప్రజలందరూ ఆర్థిక ఇబ్బందులు లేకుండా పండగని సంతోషంగా జరుపుకుంటారని తెలిపారు. గ్రామాల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి కొన్ని శక్తులు బయలుదేరాయి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామాలలోని ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉల్చాల గ్రామంలోని సాగు పొలం అంతా వర్షాధారంపైనే ఆధారపడి ఉందని రాబోయ కాలంలో సాగునీటి నీకు సాధించుకుందామని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అలివేలు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ బాటలు అనే నినాదంతో డివైఎఫ్ఐ 1980 నుండి అనేక గ్రామాల్లో వీధుల్లో ఆటల పోటీలు పాటల పోటీలు నిర్వహిస్తుందని తెలిపారు అందులో భాగంగానే ఉల్టాల గ్రామంలో ఈరోజు ముగ్గుల పోటీలు కులమతాలకు అతీతంగా అందరి మధ్యలో నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నామని తెలిపారు. నేడు దేశంలో డ్రగ్స్ మతోన్మాదం పెట్రేగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగము పేదరికము రోజురోజుకు పెరుగుతున్న ప్రభుత్వాలు వాటి పరిష్కారానికి కృషి చేయడం లేదని ఆరోపించారు ఈ తరుణంలో ప్రజలందరము ఐక్యంగా ఉండి డ్రగ్స్ మతోన్మాదం పేదరికం నిరుద్యోగం అంతమయ్యే వరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు కే అరుణ జిల్లా నాయకులు శ్యామల ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సాయి ఉదయ్ మండల కార్యదర్శి అంజి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ గ్రామ కార్యదర్శి హరి కిషన్ రెడ్డి రైతు సంఘం గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి

### జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్





**నంద్యాల జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) :**సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం పార్టీ కార్యాలయం నందు నంద్యాల పట్టణంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలు వార్డుల్లో చెందిన మహిళలు ముగ్గుల పోటీలకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ప్రతిబింజేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు,చెరుకు గడలు, పాలపొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు, ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని వివరించారు. చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు,మహిళల రంగువల్లులు, పశువుల పండగను ఘనంగానిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గెలుపొందిన మహిళలకు బహుమతులను అందించారు ... అనంతరం హరిదాసు కీర్తనలు , గంగిరెద్దు విన్యాసాలతో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంక్రాంతి పండుగ వాతావరణం నెలకొంది .. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి వార్డు అధ్యక్షులు , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తిరువాభరణం యాత్ర ప్రారంభం

## నేడు మకరవిళక్కు రోజు అయ్యప్పకు అలంకరణ



తిరువనంతపురంజనవరి 13( రిపబ్లిక్ న్యూస్) : స్వామి అయ్యప్ప పవిత్ర ఆభరణాలు 'తిరువాభరణం' తీసుకువెళ్లే వార్షిక ఉత్సవ యాత్ర ఆదివారం పథనంథిట్టలోని పందలంలో ఒక ఆలయంలో నుంచి శబరిమలకు బయలుదేరింది. ఆ పవిత్ర ఆభరణాలను ఈ నెల 14న, 'మకరవిళక్కు' ఉత్సవం రోజు స్వామి అయ్యప్పకు అలంకరించనున్నారు. ట్రావన్‌కూర్ దేవస్వమ్ బోర్డ్ (టిడిబి) ప్రతినిధులతో పాటు అనేక మంది అయ్యప్ప భక్తులు కూడా 'తిరువాభరణం ఘోషాయాత్ర' వెంట శబరిమల ఆలయానికి సాగారు. దశాబ్దాలుగా పాటిస్తున్న సంప్రదాయం ప్రకారం, పందలంలోని స్రాంబిక్కల్ ప్యాలెస్‌లోని ఖజానా నుంచి పక్రనే ఉన్న వలియకోయిక్కల్ సస్థ ఆలయానికి ఉదయం భక్తుల దర్శనార్థం తిరువాభరణాన్ని తరలించారు. టిడిబి అధికారులు ప్యాలెస్ అధికారుల నుంచి ఆభరణాలు స్వీకరించి సస్థ ఆలయానికి తీసుకువెళ్లారు. వాటిని తిలకించి, పూజలు చేసేందుకు అనేక మంది భక్తులు అక్కడికి చేరారు. 'స్వామియే శరణం అయ్యప్ప' ఉచ్చాటనల మధ్య సాంప్రదాయక తంతు, పూజలు నిర్వహించిన తదుపరి పవిత్ర ఆభరణాలను చెక్క పేటికలలో పెట్టి శబరిమలకు తీసుకువెళ్లారు.

# సమిష్టి నిర్ణయాలతో ముందుకు వెళుతున్నాం

### ఎక్కడా సమన్వయ లోపం లేదు

### సోషల్ మీడియా వేదికగా

### అసత్య ప్రచారాలు తగవు

### స్పష్టం చేసిన టిటిడి ఇవో, చైర్మన్

తిరుమల,జనవరి 13( రిపబ్లిక్ న్యూస్) : తిరుపతి తొక్కిసలాట ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీటీడీపై రకరకాల పోస్టులు పెడుతున్నారు.. అయితే, సోషల్ మీడియాలో టీటీడీపై తప్పువు వార్తలు ప్రచారం చేయడం దురదృష్టకరం అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు..తిరుమల అన్నమయ్య భవన్‌లో సోమవారం టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవోలతో కలసి టిటిడి ఛైర్మెన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దర్శన టిక్కెట్లు తిరుపతిలోనే జారి చేస్తామని స్పష్టం చేశారు.. అయితే, మార్పులు చేయాల్సి వస్తే వచ్చే ఏడాదికి నిర్ణయం తీసుకుంటాం అన్నారు.. తొక్కిసలాట ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.. ఆ ఒక్క ఘటన మినహా మిగిలినవి అన్ని బాగా జరిగాయని తెలిపారు. తిరుమల శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పటిష్టమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు పాలక మండలిలో సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుండవచ్చునేమో కాని, ఆలస్యం అవుతోందని తొందరపడి అసత్య ప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టిటిడి ఛైర్మెన్ కు, ఈవో శ్రీ శ్యామల రావుకు మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు. వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించామన్నారు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు. తిరుపతిలో జరిగిన తోపులాట సంఘటన జరగడం సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు , తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామిలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 31 మందికి పరిహారం అందించామని, మరో 20 మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. చిన్న పొరపాట్లు చేయకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడికి సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు విన్నవించారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని సూచించారు. టిటిడిలో పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టిటిడి ఛైర్మెన్ , ఈవో మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు, సమన్వయ లోపం అసలు లేదన్నారు. టిటిడి ఛైర్మెన్ ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు



సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడిలో దళారి వ్యవస్థను పూర్తిగా కట్టడి చేస్తున్నామని, ఆన్ లైన్ లో మోసాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా టిటిడి విజిలెన్స్ విభాగం గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టిటిడిలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ఎ÷-లాన్ ను అమలు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సందర్భాలలో వివిధ రంగాల నిపుణుల సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు శ్రీవారి దర్శనం, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, కంపార్ట్‌మెంమెంట్ల నిర్వహణ, వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర అంశాలు పూర్తిగా టిటిడి పరిధిలో ఉంటుందన్నారు, తిరుపతిలో జన రద్దీని ఎలా అదుపు చేయాలి, జన రద్దీ నిర్వహణ, క్యూలైన్ మేనేజ్మెంట్ , భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత ఎత్తులో ఉండాలి, ఎన్ని ఏర్పాటు చేయాలి, వాటి పటిష్టత ఎంత ఉండాలనే అంశాలు పూర్తిగా జిల్లా మేజిస్ట్రేట్ , జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వారి సూచనల మేరకు టిటిడి ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమన్వయం చేసుకుని, వారి సూచనల మేరకు టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఎక్కడైనా జన రద్దీని పూర్తిగా అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ చేతిలో ఉంటుందన్నారు. భక్తుల తోపులాట అంశంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ జరుగుతోందని, న్యాయ విచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు. ఇక, టీటీడీలో సమన్వయం లోపం ఉందంటూ జరుగుతోన్న ప్రచారాన్ని ఈవో శ్యామలరావు కొట్టిపారేశారు

టీటీడీలో సమన్వయ లోపం లేదని స్పష్టం చేసిన ఆయన.. టీటీడీలో చైర్మన్ కీలకం.. పాలకమండలిలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు అమలు చేశాం అన్నారు. అయితే, బైరాగిపట్టెడ లో భక్తులను అనుమతించే సమయంలో ప్రోటోకాల్ మేరకు విధానం పాటించలేదన్నారు.. చైర్మన్ కి నాకు మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. ఆరు నెలలుగా ఎన్నో మంచి పనులు చేశాం.. వాటిని పక్కన పెట్టేసి తొక్కిసలాట ఘటన పైనే విమర్శలు చేస్తున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు ఆవేదన వ్యక్తం చేశారు.తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో శ్రీ సి హెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు వసతి ఎవరికి కేయించాలో తెలియని అగమ్య పరిస్థితి నుంచి మరింత పూర్తి పారదర్శకంగా వసతి గదులు కేటాయిస్తున్నామన్నారు. రాబోవు రోజులలో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్ కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువ సేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. విచక్షణ కోటాను , మానవ జోక్యాలను తగ్గించి భక్తులకు త్వరతిగతిన దర్శనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

# క్రౌడ్ ఫండింగ్‌తో అతిషీ క్యాంపెయిన్

**న్యూఢిల్లీ :** పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ప్రధాన పోటీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ మధ్యే ఉంది. కాంగ్రెస్ కూడా ఒంటరిగా బరిలోకి దిగడంతో త్రిముఖ పోటీ తలెత్తడం ఖాయం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరుగుతాయని తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ నెల 10న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఆ రోజు నుంచి నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఈ నెల 17 చివరి తేదీ. ఈ పరిస్థితుల మధ్య ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ఆమె కొత్త కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించాలని ఆమె నిర్ణయించింది. ఆమె ఈ ఉదయం తన నియోజకవర్గంలో క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషికి క్రౌడ్ ఫండింగ్ కింద కేవలం 4 గంటల్లోనే 11 లక్షల రూపాయలకు పైగా విరాళాలు అందాయి. 190 మంది అతిషికి రూ.11 లక్షల 2 వేల 606 విరాళంగా ఇచ్చారు. అతిషి ఉదయం 10 గంటలకు క్రౌడ్ ఫండింగ్ కోసం విజ్ఞప్తి చేశారు. కల్కాజీ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అతిషి రూ.40 లక్షల క్రౌడ్ ఫండింగ్ కోసం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు డబ్బు అవసరమని అతిషి చెప్పింది. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు రూ.40 లక్షలు కావాలి. నా క్రౌడ్ ఫండింగ్ ప్రచారానికి మద్దతు ఇవ్వండి. మేము పారిశ్రామికవేత్తల నుండి విరాళాలు తీసుకోబోమని అతిషి చెప్పారు. మేము ప్రజల నుండి వచ్చే విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అతిషి జీబిప్తతిబప్త్రతి. జీజీఎజీజీటఎతిజూజీతీబిఎ. నీతీణ అనే లింక్‌ను




విడుదల చేస్తూ.. ఒక నాయకుడు ప్రజా విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తే, ఏర్పడిన ప్రభుత్వం అతని కోసం పనిచేస్తుందని, అతను పారిశ్రామికవేత్తల నుండి డబ్బు తీసుకొని పోటీ చేస్తే, అది అతనికి పని చేస్తుందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పడినప్పటి నుండి ఢిల్లీలోని సామాన్య ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇవ్వడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి విరాళాలు ఇచ్చారని అతిషి విలేకరుల సమావేశంలో అన్నారు. 2013లో కూడా ప్రజలు ఎన్నికల్లో చిన్న చిన్న విరాళాలు ఇచ్చారు. 2013లో తను మొదటి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఇంటింటికి వెళ్ళానన్నారు. ప్రజలు అప్పుడు 10 రూపాయలు, 50 రూపాయలు, 100 రూపాయల ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నిజాయితీగల రాజకీయాలు పెద్ద వ్యాపారవేత్తల నుండి విరాళాలు తీసుకోకపోవడం వల్లే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. వ్యాపారవేత్తల నుండి డబ్బు తీసుకున్న పార్టీలు, ఆ తర్వాత వారి ప్రభుత్వాలు వ్యాపారవేత్తల కోసం పనిచేస్తాయన్నారు. బిజెపి జాబితాకు సంబంధించి రెండు విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అతిషి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి బిజెపికి అభ్యర్థి లేరు. లేకపోతే ఎందుకు అంత సమయం తీసుకుంటుంది. బిజెపి సీనియర్ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా లేరని వినిపిస్తోందన్నారు.

# ప్రారంభమైన మహా కుంభమేళా

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా యమునా సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం. కుంభమేళా ప్రతి పన్నేండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు.కాగా 2019లో జరిగిన అర్థ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు

**45 రోజుల వేడుక..**

**రూ. 2,00,000 లక్షల కోట్ల బిజినెస్..**

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈరోజు (జనవరి 13) నుంచి మహా కుంభమేళా 2025 ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంగమ పవిత్ర జలాల్లో స్నానం చేసేందుకు కోట్లాది మంది భక్తులు ప్రయాగ్ రాజ్ చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా గంగా, యమున, సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం ఆచరించి, పూజలు చేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో కుంభమేళాలో



పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు.

**నాలుగు ప్రధాన**

కుంభమేళా భారతదేశంలోని నాలుగు ప్రధాన పవిత్ర స్థలాలలో జరుగుతుంది. హరిద్వార్ (ఉత్తరాఖండ్), ఉజ్జయిని (మధ్యప్రదేశ్), నాసిక్ (మహారాష్ట్ర), ప్రయాగ్‌రాజ్ (ఉత్తర్ ప్రదేశ్). ఈ సంవత్సరం ప్రధాన అమృత స్నానాలు జనవరి 14 (మకర సంక్రాంతి), జనవరి 29 (మౌని అమావాస్య), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహాశివరాత్రి) తేదీలలో ఉంటాయి.

**రూ. 2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా**

దీంతో ఈ సంవత్సరం మహా కుంభమేళాకు 40 కోట్లకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా. ఇది అమెరికా, రష్యా మొత్తం జనాభా కంటే ఎక్కువ కావడం విశేషం. ఈ మహా కుంభమేళా నిర్వహణ కోసం ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 7,000 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించింది. ఫిబ్రవరి 26 వరకు కొనసాగే ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు కూడా శుభప్రదం అవుతుంది. ఈ మహా కుంభమేళా కారణంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం మహా కుంభమేళా 2025 ద్వారా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

**పెరగనున్న యూపీ జీడీపీ**

ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు సగటున రూ. 5,000 ఖర్చు చేస్తే, ఈ కార్యక్రమం నుంచి వచ్చే మొత్తం ఆదాయం రూ.2 లక్షల కోట్లు అవుతుందని అంచనా. కొన్ని అంచనాల ప్రకారం భక్తుల తలసరి వ్యయం రూ. 10,000 వరకు చేరవచ్చని చెబుతున్నారు. అయితే అయితే మొత్తం ఆర్థిక ప్రభావం రూ. 4 లక్షల కోట్లకు చేరుకుంటుందని చెబుతున్నారు. దీంతో యూపీ జీడీపీ 1 శాతానికి పైగా పెరుగుతుందని అంచనా. అయితే 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అర్థ కుంభమేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1.2 లక్షల కోట్లు వచ్చిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇటీవల అన్నారు. ఈసారి మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. దీంతో ఈసారి మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**వివిధ వ్యాపారాల నుంచి ఎంత ఆదాయం**

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (%జూ×ు%) ప్రకారం మహా కుంభమేళా నుంచి వివిధ పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నారు. ప్యాకేజ్డ్ ఫుడ్స్, వాటర్, బిస్కెట్లు, జ్యూస్‌లు, ఇతర ఆహార పదార్థాల వ్యాపారం దాదాపు రూ.20,000 కోట్ల టర్నోవర్‌ను సృష్టిస్తుందని అంచనా. దీంతోపాటు ప్రసాదం, మతపరమైన దుస్తులు, నూనె, దీపాలు, గంగా జలం, విగ్రహాలు, ధూపం కర్రలు, మతపరమైన పుస్తకాలు వంటి ఇతర ఉత్పత్తుల ద్వారా రూ. 20,000 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**ట్రావెల్ ప్యాకేజీలు..**

ఇది కాకుండా స్థానిక, అంతర్రాష్ట్ర సేవలు, సరుకు రవాణా, టాక్సీ సేవలను కలిగి ఉన్న రవాణా, లాజిస్టిక్స్ రంగం రూ. 10,000 కోట్లు రానుంది. టూర్ గైడ్‌లు, ట్రావెల్ ప్యాకేజీల వంటి పర్యాటక సేవల నుంచి కూడా రూ.10,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే ఛాన్సుంది. తాత్కాలిక వైద్య శిబిరాలు, ఆయుర్వేద ఉత్పత్తులు, మందుల ద్వారా రూ.3,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా వేశారు. వినోదం, ప్రకటనలు, ప్రచార కార్యకలాపాల ద్వారా మరో రూ. 10,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా.

# బ్రాహ్మణ జంట నలుగురు పిల్లలను కంటే.. మధ్యప్రదేశ్ బోర్డు వినూత్న ఆఫర్..!

యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్ ఇచ్చింది. బ్రాహ్మణ యువ జంటలు నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతిగా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన పరుశురామ్ కళ్యాణ్ బోర్డు అధ్యక్షుడు పండిట్ విష్ణు రజోరియా ఈ ప్రకటన చేశారు. రాష్ట్ర క్యాబినెట్ హోదాలో ఉన్న ఆయన ఇలాంటి ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన బ్రాహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన కార్యక్రమంలో రజోరియా మాట్లాడుతూ.. దేశంలో నాస్తికుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు. మనం కుటుంబాలపై దృష్టి సారించకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. 'నాకు యువత మీద చాలా ఆశలు ఉన్నాయి. వయసుపైడిన వారిపై పెద్దగా ఆశలు పెట్టుకోలేం. జాగ్రత్తగా వినండి. భవిష్యత్ తరాన్ని రక్షించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. యువత జీవితంలో సెటిలై ఒక సంతానంతో సరిపెట్టుకుంటున్నారు. ఇది పెద్ద సమస్య అయిపోయింది. ప్రతి జంట నలుగురు పిల్లలను కనాలని నేను మిమ్ములను కోరుతున్నా' అని రజోరియా సూచించారు. నలుగురు పిల్లలను



కంటే ఆ బ్రాహ్మణ జంటకు పరుశురామ్ కళ్యాణ్ బోర్డు రూ.లక్ష బహుమతి ఇస్తుందని రజోరియా చెప్పారు. బోర్డు అధ్యక్షుడిగా తాను ఉన్నా లేకున్నా ఈ నగదు పురస్కారం ఇవ్వబడుతుందని అన్నారు. యువత చాలా మంది పిల్లల చదువుల ఖర్చు భారీగా ఉంటుందని చెబుతున్నారని, ఏదోలా పిల్లలను చదించుకోవాలని, ఖర్చు భయంతో పిల్లలను కనడం ఆపవద్దని సూచించారు. అలా చేస్తే దేశం పూర్తిగా నాస్తికుల చేతుల్లోకి వెళ్లిపోతుందని చెప్పారు. అనంతరం రజోరియా ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఈ ప్రకటన పూర్తిగా తన వ్యక్తిగతమని, ఈ ప్రకటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బ్రాహ్మణ కులానికి సంబంధించిన కార్యక్రమంలో తాను ఈ ప్రకటన చేశానని చెప్పారు. పిల్లలను చదివించడం, ఉన్నత స్థానాలకు చేర్చడం బ్రాహ్మణ సమాజానికి పెద్ద కష్టమేమీ కాదని అన్నారు.

## యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్

**నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతి**

**భోపాల్ :** యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్ ఇచ్చింది. బ్రాహ్మణ యువ జంటలు నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతిగా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన పరుశురామ్ కళ్యాణ్ బోర్డు అధ్యక్షుడు పండిట్ విష్ణు రజోరియా ఈ ప్రకటన చేశారు. రాష్ట్ర క్యాబినెట్ హోదాలో ఉన్న ఆయన ఇలాంటి ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన బ్రాహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన కార్యక్రమంలో రజోరియా మాట్లాడుతూ.. దేశంలో నాస్తికుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు. మనం కుటుంబాలపై దృష్టి సారించకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. 'నాకు యువత మీద చాలా ఆశలు ఉన్నాయి. వయసుపైడిన వారిపై పెద్దగా ఆశలు పెట్టుకోలేం. జాగ్రత్తగా వినండి. భవిష్యత్ తరాన్ని రక్షించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. యువత జీవితంలో సెటిలై ఒక సంతానంతో సరిపెట్టుకుంటున్నారు. ఇది పెద్ద సమస్య అయిపోయింది. ప్రతి జంట నలుగురు పిల్లలను కనాలని నేను మిమ్ములను కోరుతున్నా' అని రజోరియా సూచించారు. నలుగురు పిల్లలను కంటే ఆ బ్రాహ్మణ జంటకు పరుశురామ్ కళ్యాణ్ బోర్డు రూ.లక్ష బహుమతి ఇస్తుందని రజోరియా చెప్పారు. బోర్డు అధ్యక్షుడిగా తాను ఉన్నా లేకున్నా ఈ నగదు పురస్కారం ఇవ్వబడుతుందని అన్నారు. యువత చాలా మంది పిల్లల చదువుల ఖర్చు భారీగా ఉంటుందని చెబుతున్నారని, ఏదోలా పిల్లలను చదించుకోవాలని, ఖర్చు భయంతో పిల్లలను కనడం ఆపవద్దని సూచించారు. అలా చేస్తే దేశం పూర్తిగా నాస్తికుల చేతుల్లోకి వెళ్లిపోతుందని చెప్పారు.అనంతరం రజోరియా ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఈ ప్రకటన పూర్తిగా తన వ్యక్తిగతమని, ఈ ప్రకటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బ్రాహ్మణ కులానికి సంబంధించిన కార్యక్రమంలో తాను ఈ ప్రకటన చేశానని చెప్పారు. పిల్లలను చదివించడం, ఉన్నత స్థానాలకు చేర్చడం బ్రాహ్మణ సమాజానికి పెద్ద కష్టమేమీ కాదని అన్నారు.

## రైతులకు గుడ్ న్యూస్.. వచ్చే నెల ఖాతాల్లోకి రూ.10 వేలు



వచ్చే ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బడ్జెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

**ఫిబ్రవరి మొదటి వారంలో..**

అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

**వీరికి ఎంతో ఉపయోగం..**

తాజా సమాచారం ప్రకారం రైతుల %వ-ఖ్జ% (ఎలక్ట్రానిక్ కేవైసి) పూర్తి చేసుకున్న వారికే పథకంలో ప్రయోజనం లభిస్తుంది. %వ-ఖ్జ% పూర్తి చేయని రైతులు ఈ పథకం ప్రయోజనాలు పొందలేరు. అయితే గతంలో రైతులు ఏడాదికి రూ. 6 వేలను మూడు వాయిదాలను పొందుతారు. ఇప్పుడు పెంచనున్న రూ.10 వేల మొత్తాన్ని మూడు వాయిదాలలో ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం కింద అందించే మొత్తం రూ.10,000 అందిస్తే రైతులకు వ్యవసాయ పనులు, కూలీలకు, కరెంట్ సహా ఇతర ఖర్చులకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా చిన్న రైతులకు ఈ మొత్తం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నిధులు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.

**పీఎం కిసాన్ నిధి పథకం**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2018 డిసెంబర్ 1న ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా రైతులకు సహాయం అందించడమే ఈ పథకపు ప్రధాన ఉద్దేశం. 18వ విడత విడుదలతో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతులు %ూవీ-ఖ×ూాాచీ% పథకం కింద రూ. 3.45 లక్షల కోట్లు అందుకున్నారు. ఈ ఏడాది 19వ విడత నిధులు విడుదల చేయనున్నారు.

## గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తానీయులే



**న్యూఢిల్లీ :** గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకోవడంతో ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

## బాక్సాఫీస్‌ను షేకాడిస్తున్న డాకు మహారాజ్..

# తొలిరోజే కలెక్షన్ల ఊచకోత!

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా నటించింన హై వోల్టేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డాకు మహారాజ్ సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన సంగతి తెలిసిందే. మాస్ మువీలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరుగాంచిన యువ డైరెక్టర్ బాబీ కొల్లి, బాలయ్య కాంబినేషన్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మువీ తొలి రోజు నుంచే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంది. మరోవైపు పాజిటివ్ రివ్యూలు, మౌత్ టాక్‌తో బాలకృష్ణ సాలీడ్ ఓపెనింగ్స్ మంచి బజ్ క్రియేట్ చేసింది. బాలయ్య వన్ మ్యాన్ షో అంటూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ మూవీ ఫస్ట్ డే బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. డాకు మహరాజ్ ప్రపంచ వ్యాప్తంగా తొలి రోజు ఏకంగా రూ.56 కోట్లు వసూలు చేసింది. ఇక ఈ రోజు ఆదివారం, పైగా పండగా కూడా.. దీంతో థియేటర్లన్నీ కిటకిటలాడిపోతున్నాయి. గాడ్ ఆఫ్ మాసెస్ బాలయ్య దూకుడుకు బాక్సాఫీస్ కలెక్షన్ తో పాటు అన్నిచోట్ల థియేటర్ ఫుల్ ఆక్యుపెన్సీ కూడా నమోదు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ రోజు కూడా బ్లాక్‌బస్టర్ జోరును కొనసాగిస్తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ మువీ సంక్రాంతి సెలవుల్లో బాక్సాఫీస్‌ను మరింత కొల్లగొట్టే అవకాశం ఉన్నట్లు ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. కాగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి వరుస విజయాలతో హ్యాట్రిక్ కొట్టి మాంచి ఊపులో ఉన్న బాలయ్య.. ఇప్పుడు మరో విజయాన్ని తన ఖాతాలో జమ చేసుకున్నాడు. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు భారీ బడ్జెట్‌తో డాక్ మహరాజ్ మువీని నిర్మించారు. ఇందులో బాలకృష్ణ సరసన ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించగా శ్రద్ధా శ్రీనాథ్ , చాందినీ చౌదరి, ఊర్వశి రౌతేలా, సచిన్ ఖేడేకర్, హర్షవర్ధన్, హిమజ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఇక బాలీవుడ్ స్టార్ యాక్టర్ బాబీ డియోల్ ప్రతినాయకుడు (విలన్) పాత్రలో అలరించారు. పాటల మాంత్రికులు థమన్ స్వరాలు సమకూర్చారు. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రహణం, రూబెన్ %-% నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ అందించారు.




## చేసినా సినిమాలన్నీ యావరేజ్..

# ఒక్క సినిమాతో పాన్ ఇండియాను షేక్ చేసింది



సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టింది. ప్రస్తుతం ఇండస్ట్రీలో భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్న బ్యూటీస్ లో ఆ అమ్మడు ఒకరు. చిన్నవయసులోనే కోట్ల రూపాయిలను సంపాదించింది. అలాగే సోషల్ మీడియాలో నిత్యం గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నెటిజన్స్ మతిపోగొట్టేస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు 27 సంవత్సరాలు. కానీ కోట్ల కొద్దీ ఆస్తిపాస్తులు కూడబెట్టింది. చాలా కాలంగా హిట్స్ లేక సతమతం అయిన ఈ వయ్యారి గతేడాగి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకుంది. దీంతో ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. ఒకే ఒక్క సినిమాతో ఏకంగా ఇండస్ట్రీని షేక్ చేసింది. ఇంతకు ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. ప్రస్తుతం పాన్ ఇండియా లెవల్లో ఓరేంజ్ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్న ముద్దుగుమ్మ. హిందీలో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. నటిగా అద్భుతమైన నటనకు ప్రశంసలు అందుకున్న జాన్వీకి సరైన బ్రేక్ రాలేదు. గతేడాది యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సూపర్ హిట్ కావడంతో ఈ అమ్మడు క్రేజ్ ఊహించని రేంజ్ లో మారిపోయింది. దీంతో తెలుగులో మరిన్ని ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తుంది. అలాగే దేవర పార్ట్ 2లో నటిస్తుంది. దేవర సినిమా తర్వాత జాన్వీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. 27 ఏళ్ల వయసులోనే కోట్ల ఆస్తిని కూడబెట్టింది. తల్లి స్టార్ హీరోయిన్, తండ్రి బడా నిర్మాత అయినా కూడా జాన్వీ సొంతంగా సంపాదిస్తూ కోట్లు సంపాదించింది. కొన్ని రోజుల క్రితం ఓ ఖరీదైన బంగ్లాను కొనుగోలు చేసింది. అలాగే ఈ అమ్మడి దగ్గర కాస్ట్లీ కార్లు ఉన్నాయి. అలాగే సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు వెర్రెక్కిస్తుంది.

## మన్మథుడు హీరోయిన్ అన్షుపై హాట్ కామెంట్స్ దుమారం..

## డైరెక్టర్ త్రినాథరావు నక్కిన క్షమాపణలు



త్రినాథ రావు నక్కిన డైరెక్షన్‌లో సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం మజాకా. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రలో నటిస్తోంది. కాగా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో త్రినాథరావు నక్కిన చేసిన కామెంట్స్ ఇండస్ట్రీ సర్కిల్‌లో తీవ్రదుమారం రేపాయి. ఈవెంట్‌లో త్రినాథ రావు నక్కిన మాట్లాడుతూ.. మన్మథుడు సినిమా తర్వాత అన్షు ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉందంటూ.. ఆమె ఫారిన్ నుంచి వచ్చాక సన్నగా ఉందని, కాదమ్మా తెలుగుకు సరిపోదు, కొంచెం అన్నీ ఎక్కువ సైజుల్లో ఉండాలని చెప్పా.. పర్లేదు ఇప్పుడు కొంచెం ఇంప్రూవ్ అయిందంటూ కామెంట్ చేశాడు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవడమే కాకుండా మహిళా కమిషన్ దృష్టికి కూడా వెళ్లింది. త్రినాథరావు వ్యాఖ్యలను సుమోటోగా సీక్వరించిన మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద.. త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా త్రినాథరావు ఎక్స్ వేదికగా క్షమాపణలు తెలియజేస్తూ వీడియో విడుదల చేశాడు. అందరికీ నమస్కారం.. ముఖ్యంగా మహిళలకు, అన్షుకు.. నా మాటల వల్ల బాధపడ్డ ఆడవాళ్లందరికీ నా క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను, నా ఉద్దేశ్యం ఎవరిని బాధ కలిగించడం కాదు తెలిసి చేసినా తెలియకుండా చేసిన తప్పు తప్పే మీరందరూ పెద్ద మనసు చేసుకొని నన్ను క్షమిస్తారని కోరుకుంటున్నానన్నారు.

## అజిత్ కుమార్

## విదాముయార్చి ట్రైలర్ అనౌన్స్‌మెంట్ టైం ఫిక్స్!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఒకటి. ఏకే 62గా వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ ట్రైలర్‌ను ఎప్పుడు లాంచ్ చేయబోతున్నారనే దానిపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఆరవ్ కీ మరో ముఖ్య పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com